ఘటన

మంత్రప్రగడ సేకరణలు

"పశ్చాత్తాపమే పాప పరిహారము"

పెద్ద పెద్ద అక్షరాలతో ఉన్న ఆ వాక్యాన్నే చూస్తూ కూచున్నాను.

అదొక మిషన్ హాస్పిటల్. పెద్ద ఆవరణలో, పచ్చని పచ్చికలో ప్రశాంతమైన వాతావరణంలో నిశ్చలంగా నిలుచున్న చెట్లమధ్య గంభీరంగా ఉన్న తెల్లని ఆ భవనాన్ని చూస్తుంటే ఆస్పత్రిలా కాక అభయ హస్తంతో నిలిచే మేరిమాత ఆలయంలా కనుపించింది మా ఆంటీ అక్కడ హెడ్ నర్స్. చిన్నప్పటినుంచి మా పిన్ని అంటే నాకు చాల ఇష్టం. రెండు నెలల క్రితమే ఇక్కడకు ట్రాన్స్‌ఫరై వచ్చారావిడ. మొదటినుంచి నాకు హాస్పిటల్స్ అన్నా, డాక్టర్లన్నా అయిష్టం.

మా బాబులు రాజా, మధు స్కూల్ కెళ్ళారు నాకు ఏం తోచక పిన్నిని చూద్దామని ఇలా వచ్చాను అదే మొదటిసారి నేనా హాస్పిటల్ కెళ్ళటం. ఆమె తన డ్యూటీ ముగించుకుని వచ్చి నాకు హాస్పిటల్ చూపిస్తున్నది. "ఇది టి బి వార్డ్, ఇది అవుట్ పేషెంట్స్ వార్డ్, ఇది ఆపరేషన్ రూం. ఇది ప్రసూతి వార్డ్, ఇది పిల్లల వార్డ్. ఇది వొక్క మీ అంరేషన్లు చేసేది" ఏవో యింగా పడుకున్న రోగులను జాలిగా చూస్తూ నడుస్తున్నాను "అది డెడ్ రూం" దూరం నుంచి చూపారు ఆంటీ

"ఎవరైనా ఉన్నారా ఆంటీ" కుతూహలంగా అడిగాను

"ఒక చిన్ని పాప ఉంది రా చూస్తావా" తల పూపాను రూం అలుపులు తీశారు ఒక మామిడి గదిలో ఇనుప లీగల మంచం మీద గుడ్డల్లో చుట్టి పడుకోబెట్టి ఉంది మూడేళ్ళపాప శరీరం. తను భూమ్మీదకొచ్చిన పని నెరవేరిందన్నట్లు నిశ్చలంగా నిద్రపోతున్నది ఏ తల్లి కన్నబిడ్డో మనసంతా బాధగా అయిపోయింది. అలా చూస్తూ, చూస్తూ మళ్ళా చిల్డ్రన్స్ వార్డ్ లోకి వచ్చాము. ఉయ్యాలలన్నీ నీట్‌గా వేసిన ప్రక్కలతో వరుసగా ఉన్నాయి "కుటుంబ నియంత్రణ ధర్మమా అని డెలివరీ వార్డ్‌లో బెడ్స్, ఎక్కడ ఉయ్యాలలు చాలావరకు ఖాళీగా ఉన్నారు" ఒక పాపను ఉయ్యాలనుంచి తీస్తూ అన్నారు ఆంటీ అంతకుముందు ఉయ్యాలలో ఉన్న పాపలందరూ తల్లులదగ్గర

పడుకోబెట్టి బడ్డారు ఆంటీ చేతిలోని పాప నిద్రాభంగం కలిగించినందుకు కాబోలు చిరాగ్గా కదిలింది నాలుగో నెల వచ్చిందనుకుంటాను బొద్దుగా నల్లని ఉంగరాల జుట్టుతో, చిన్ని గులాబిరంగు పెదాలతో, అందంగా ఉంది తెల్లని ముఖంలో ఆల్చిప్పలాంటి కళ్ళు "ఎంత బాగుంది ఆంటీ ఎవరిపాప. నాకు ఆడపిల్లలంటే చాల ఇష్టం. కాని నాకు ఇద్దరూ మగపిల్లలే"

"ఎవరి పాప కాదు ఆస్పత్రి పాప"

"అంటే"

"అంటే అది అంతే"

"ప్లీజ్ చెప్పండి ఆంటీ ఎందుకలా..." నాలో ఆతృత ఉరకలు లేస్తోంది

"ఈ పాప వెనుక ఒక కథ ఉంది తల్లి పంజాబి యువతి తండ్రి ఆంధ్రా యువకుడు ప్రేమించానని కబుర్లు చెప్పాడు వాళ్ళు అనుభవించిన ఆనందానికి ప్రతిఫలం లభించబోతున్నదని తెలిశాక పెళ్లి చేసుకుంటానని ఇక్కడకు తెచ్చేశాడు. హాస్పిటల్‌లో చేర్చి డబ్బిచ్చి తల్లి తండ్రికి చెప్పివస్తానని వెళ్ళిపోయాడు ఈ పాప పుట్టాక చాల రోజులు అతని కోసం ఎదురు చూసింది ఒక రాత్రి అతని పేరు, ఫోటో, వివరాలతో ఉత్తరం వ్రాసి పాప ప్రక్కన పెట్టి ఆత్మహత్య చేసుకుంది పాపం కదూ." వింటున్న నాకు ఆశ్చర్యం, బాధలోపాటు అపుదామన్నా ఆగని కన్నీరు జలజలా రాలాయి ఈ పాప పెద్దదైతే ఇంత నిశ్చింతగా, నిటురించగలదా? తనొక అనాథ అని, తన కెవరు అప్తులు, ఆత్మీయులు ఎవరూ లేరని తెలిసిన క్షణంలో భవిష్యత్తులో ఎంత బాధపడుతుందో? జాలిగా గుండెలకు హత్తుకున్నాను

ఇంటికి వచ్చినా నా ఆలోచనలు నన్ను వదలలేదు అంతలో పిల్లలిద్దరూ వచ్చారు. ఆలోచిస్తూనే పిల్లలిద్దరూ అన్నాలు తింటూ ఉన్నారు. "అమ్మా రఘు వాళ్ళింట్లో చిన్ని పాప ఉందమ్మా. భలే బాగుంది." మధూ అన్నాడు.

"అమ్మా మన యింట్లో పాప లేదుగా ఎలా?" బిక్కమొహం వేసి అన్నాడు రాజా.

మెరుపులాంటి ఆలోచన వచ్చింది నాకు పోనీ ఆ పాపను నేనే తెచ్చేసుకుంటే. ఆ భావం నాలో అంతులేని ఆనందాన్ని కలిగించింది ఎవరైనా కావాలంటే ఆ పాపను యిచ్చేస్తామని ఆంటీ కూడా చెప్పారు. రవి ఎప్పుడు వస్తారా అని ఆదుర్దాగా ఎదురు చూట్టం ప్రారంభించాను వారు ఆఫీసునుండి రాగానే అడిగెయ్యాలి ఎలాగైనా ఆ పాపను తెచ్చుకోవాలి. పాపను స్వంతం చేసుకోవాలన్న కోరిక చాల అర్జెంటుగా చెయ్యాల్సిన పని అనిపిస్తోంది ఎంత ముద్దుగా ఉంది పాప మా కెలాగూ పాప లెదు చిన్నవాడు రాజాకు అప్పుడే మూడోఏడు కూడా వచ్చింది ఎప్పుడు బదవుతుందా, ఎప్పుడు రవి వస్తారా అన్న ఆతృతతో సరిగ్గా ఒక్క పని చెయ్యలేక పోయాను.

ఎదురు చూసిన సాయింత్రం మెల్లగా వచ్చింది. రవి వస్తూనే ఇద్దరు స్నేహితులను వెంటేసుకుని వచ్చారు టిఫిన్ లని మళ్ళా తయారౌతున్న వారిని చూస్తుంటే నాకు నీరసం వచ్చింది "రాదా నా కోసం చూడక అన్నం లేనియె నెను సినిమా కెళ్తున్నాను" అంటున్నవారిని చూస్తుంటే ఎళ్ళ మండింది కాని ఏంచెయ్యను రాత్రి సినిమా నుంచి రాగానే చెబుదామని నిర్ణయించేశాను

కాని రవి స్నేహితుడు అతనిని వదర్లేడు ఎవరో చిన్నవాటి స్నేహితుడు పరాల్తగా కనిపించాడు అని తీసుకొచ్చారు అల్పం అన్నాయిగా కబుర్లు చెబుతూ స్నేహితుడు ప్రక్కన పడుకున్న వారిని చూస్తుంటే కోపం, ఏడుపు వచ్చాయి ఉదయంనుంచి విన్ని అనుకున్నాను సాయింత్రం వారు ఆఫీస్ నుంచి రాగానే టిఫిన్ పెడుతూనో, రాత్రి అన్నం పెట్టేటప్పుడో, తిన్న తరువాత వాలు కుర్చీలో కూర్చున్నప్పుడు చిలకలు అందిస్తూనో అలా ఎప్పుడో ఏకాంత సేవలలో నెమ్మదిగా పాప విషయం చెప్పి రేపు తెచ్చేసుకుందామనుకున్నాను. నా ఖర్మకాలి ఆ స్నేహితుడు ఈ రోజే రావాలా?

ఎవరైనా అడిగితే పాపను యిచ్చేస్తామని చెప్పారు ఆంటీ. దేవుడా ఎవరు రాకుండా ఉండాలి. పాపను ఎలా తెచ్చుకోవటం? అలో

చనలతో నిద్రపట్టకపట్టక ఆ రాత్రి గడిపేశాను మర్నాడు రాత్రికి గాని వారికీ విషయం చెప్పటం కుదరలేదు.

నేను చెప్పిందంతా శ్రద్ధగా విని "నీకేమైనా పిచ్చి పట్టిందా మనకిక పాపలే పుట్టరా? రాజాకు మూడేళ్ళు వస్తేమాత్రం. మనమేమన్నా ముసిలాళ్ళమై పోయామా" ఆయన నిర్ణయం వింటే అరగంటనుంచి మొత్తుకున్నదంతా బూడిదలో పోసిన పన్నీరౌతున్నందుకు బాధగా ఉంది

"కాదండి ఆ పాపకు తల్లీ తండ్రీలేరు చాల బాపుంది మనం తీసుకుంటే ఒక అనాథకు ఆశ్రయమిచ్చినట్లు ఉంటుంది మన పిల్లల్లో కలసిపోతుంది కూడా" చివరిసారిగా ప్రయత్నించాను

"పిచ్చిపిల్లా! అలాంటి అనాథలు ఈ దేశంలో ఎందరో ఉన్నారు. రోజుకు ఎంతమంది అనాథలుగా పుడుతున్నారో. వాళ్ళందరికీ నువ్వు ఆశ్రయం యివ్వగలవా. అమ్మవై ఆదరించగలవా? నీకంత జాలిగా ఉంటే కొంచెం డబ్బివ్వు. ఆసలా హాస్పిటల్ కెందుకెళ్ళావు? పిచ్చిగా ఆలోచించక పడుకో" చేయి చాచి దగ్గరకు తీసుకుంటూ అన్నారు

నా మనసులో అశాంతిగా, ఏదో మంటగా ఉంది కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి ఎంత మరిచిపోదామని ప్రయత్నించినా చిన్నారి పాప మరుపు రానటంలేదు. నిద్రరాని కళ్ళతో అలా ఆలోచిస్తూ, బాధపడుతూ పడుకున్నాను నా ఆలోచనతో పని లేదన్నట్లుగా తెల్లారిపోయింది.

* * *

వారం రోజుల వరకూ కోపంతో రవితో మాట్లాడలేదు పాపను తెచ్చుకోలేనని తెలిసి కూడా పాపమీది మమకారాన్ని చంపుకోలేక పోయాను రోజూ హాస్పిటల్‌కి వెళ్ళి పాపను ఎత్తుకుని ఆడించి వచ్చేదాన్ని నా అదృష్టమో పాప దురదృష్టమో పాపకోసం ఎవరూ రాలేదు పాపకు సరోజ అని నేనే పేరు పెట్టాను, నేను వచ్చే టైముకి నాకోసం కిటికీలో కాచుకుని కూచునేది నన్నంత దూరాన చూస్తూనే 'అమ్మ, అమ్మ' అంటూ కేరింతలు కొట్టేది

రెండు సంవత్సరాలు గడిచిపోయాయి. పాప నా ఆరోప్రాణం అయింది మా ఇంట్లోకి మరో కొత్త మెంబరు వచ్చాడు. క్రితంసారి రెండుసార్లు పాప కావాలనుకున్నాను కాని ఈసారి మాత్రం పాప పుడుతుందేమో, సరోజమీది మమత తగ్గిపోతుందేమోనని భయపడ్డాను హాస్పిటల్‌లో నెల రోజులు ఉండాల్సివచ్చింది ఈ నెల రోజులు

బాధ..

సరోజను వదలి క్షణం ఉండలేదు. పసివాడినికూడా అంతశ్రద్ధగా చూడలేదేమో. ఇది ఏ నాటి అనుబంధమో? ఆరోజు సరోజ పుట్టినరోజు.

హాస్పిటల్ నుంచి వచ్చి వారం రోజులౌతుంది. మొదటి, రెండవ పుట్టినరోజు పండుగలు సరోజ మాఇంట్లోనే గడుపుకుంది. సరోజకు కొత్తగౌనుతొడిగి హాస్పిటల్‌స్టాఫ్‌కు స్వీట్స్ పంచిపెట్టేదాన్ని. ఆ రోజు కూడా పాపను ముస్తాబుచేసి ఇంటికి తీసికెళ్దామని గౌను, గాజులు, స్వీట్స్ అన్నీ తెచ్చాను. హాస్పిటల్ కెళ్ళి సరాసరి సరోజ ఉండే దగ్గరకు వెళ్ళాను నన్ను చూడగానే 'అమ్మా, అంటూ పరుగున వచ్చే పాప కనుపించలేదు.

ఆంటీ రూంకి తీసుకెళ్లారని అక్కడి డ్యూటీ నర్స్ చెప్పింది. కొంచెంసేపు ఎదురు చూసి ఇక ఆగలేక నేనే బయలుదేరాను. వరండాలో ఆ చివరనుంచుని ఎవరో కారులో ఉన్నవాళ్ళకు టా! టా! చెప్తున్నారు కారు వెళ్లిపోయింతరువాత ఆంటీ లోపలికివచ్చారు. నా కళ్లు సరోజ కోసం అసహనంగా వెతుకుతున్నాయి 'నమస్తే ఆంటీ, పాపఏది ఈవాళ సరోజ పుట్టినరోజుకదా ఇంటికి తీసికెళ్ళాలి. ఇండస్వీట్స్ నాకు టైమ్ లేదు ఈసారి స్టాఫ్‌కు మీరేపంచండి త్వరగాసరోజనివ్వండి'' గుక్కతిప్పకోకుండా మాట్లాడుతున్న నన్ను చూసి ఆంటీ నవ్వుతూ 'రాధా నీకో శుభవార్త చెప్పనా' అన్నారు

''ప్లీజ్ ఆంటీ శుభవార్తలు తరువాత

ఘటన

ముందు సరోజ నివ్వండి'' పాకెట్స్ పట్టుకుని నిలబడుతూ అన్నాను.

''తొందరపడకు నిదానంగాకూచునివిను. ఈరోజు ఓ గమ్మత్తు జరిగింది. సరోజ తండ్రికి ఇన్నాళ్ళకి జ్ఞానోదయం కలిగింది కాబోలు కూతురుకోసం వచ్చాడు. ఆమె అడ్రస్ చెప్పమన్నాడు చనిపోయిందనిచెపితే తనఅసమర్థకు బాధపడ్డాడు సరోజనైనా యిమ్మని అడిగి తీసికెళ్ళిపోయాడు ..''మా ఆంటీ చెబుతున్న తరువాత మాటలు వినిపించలేదు నాచేతిలోని పాకెట్ జారిపడిపోయింది.

సరోజ వెళ్ళిపోయింది. నమ్మలేకుండా ఉన్నాను ఇంకా సరోజ ఎక్కడనుండో 'అమ్మా' అని పిలుస్తున్నట్లుగా ఉంది—ఆగని కన్నీరు జలజలా చెక్కిళ్లపై రాలింది ''ఛా ఏమిటి రాధ. నువెప్పుడు బాధపడే దానివిగా. తనకెవరూ లేరని. సరోజకు ఇప్పుడు కన్నతండ్రి ఉన్నారు. లోకంలోని అందరిలాగానే తనూ ఆనందంగా ఉంటుంది. బి. హాపీ మైచైల్డ్'' ఓదార్చారు ఆంటీ.

ఉత్తచేతులతో వెనుతిరిగాను. ఇంటికెలా వెళ్ళానో నాకే తెలియదు మనసంతా శూన్యమై పోయింది. పోనీలే కన్నతండ్రి దగ్గర సరోజ అందరిలా పెరుగుతుంది నే నెలాగూ తీసుకునిరాలేను. ఎక్కడో ఒకచోట సరోజ సుఖంగా ఉంటుంది అంతే చాలు. నన్ను నేనెంత ఊరడించుకున్నా మనసు సమాధానపడలేదు, అన్నం తినకుండా ఏడుస్తూపడుకున్న నా దగ్గరకు వచ్చాడు మధు వర్షించబోయే మేఘాల్లా ఉన్నాయి వాడి కళ్లు. ''సరోజ వెళ్లిపోయిందని ఏడుస్తున్నావా అమ్మా నేను తెచ్చిస్తాగా ఏడవకు''చిట్టి చిట్టి చేతులతో నా కన్నీళ్ళు తుడుస్తున్న వాడిని దగ్గరకు తీసుకున్నాను. కాలం జరిగిపోతోంది. సరోజ జ్ఞానకం వచ్చిన పుణ్యాల్లా దాని ఫోటోలు ముందు పెట్టుకునే దాన్ని, ప్రతి పుట్టినరోజుకు సరోజ పేరుమీద కొంత డబ్బు బట్టలు హాస్పిటల్ కిచ్చేదాన్ని.

2

పదహారు సంవత్సరాలు గడిచిపోయాయి పెద్దవాడు మధు నాగపూర్‌లో బియ్యూ చదువుతున్నాడు తరువాత రాజా బి యస్సీ. రఘు ఇంటర్ మధు ఒక్కడే అంత దూరాన ఉన్నాడు వాడంటే నాకు కొంచెం ఇష్టం ఎక్కువ. మధును వదలిఉండాలంటే మొదట చాల బాధపడ్డాను. రెక్కలొచ్చిన పక్షి ఎగరటం సహజం కదా. మొదటిసారి శెలవలు యిచ్చినపుడు ఒక్క రోజుకూడా ఆలస్యం చెయ్యకుండా ఇంటికి వచ్చేశాడు.

నాగపూర్ నీళ్ళు ఒంటికి పడి కొంచెం లావెక్కాడు పచ్చగా, ఆరోగ్యంగా ఉన్నాడు. మొన్నటిదాకా నా పడిలో ఆడుకున్న మధు హఠాత్తుగా ఎదిగిపోయినట్లుగా అనిపించింది. తృప్తితీరా చూసుకుని దిష్టి తీసివేశాను ఆ రాత్రి అక్కడి కాలేజీ కబుర్లు, స్నేహితుల కబుర్లు చెప్పి నవ్వించాడు హాస్టల్‌లో సౌకర్యంగా లేదని వేరే గదిలో మరో ఇద్దరు స్నేహితులతో ఉంటున్నాడట. మధు ఉన్న నెల రోజులు చకచకా గడిచిపోయాయి వెళ్ళే రోజున వంగి నా కాళ్ళకు దణ్ణం పెడుతున్న మధును దగ్గరకు తీసుకుని కళ్ళనీళ్ళు పెట్టుకున్నాను

''అమ్మా నువ్విలా బాధపడితే నేను వెళ్ళను వెళ్ళినా అక్కడ ఉండలేను.'' చిన్న పిల్లాడిలా నా భుజం మీద తల వాల్చి అన్నాడు మధు.

''ఛా. లేదురా నాన్నా వెళ్ళు'' కళ్ళు తుడుచుకున్నాను

''బాగుంది ఆడపిల్లను అత్తగారింటికి పంపినట్లు ఏమిటీ అప్పగింతలు'' నవ్వుతూ వెక్కిరించారాయన. ఆ మాటతో నాకు హఠాత్తుగా సరోజ గుర్తుకొచ్చింది. సరోజ కిప్పుడు పెళ్ళీడు వచ్చి ఉంటుంది ఆడపిల్లలు

డా పి.వి కె రావ్, B.A., సెక్స్ స్పెషలిస్ట్

వైద్యవిద్వాన్ — వైద్యాచార్య హస్తప్రయోగం, పరమబల హీనత, అంగము చిన్నదగుట, శీఘ్రస్కలనము, శుక్రనష్టము, సుఖరోగములకు, మానసిక వ్యాధులకు శాస్త్రీయ చికిత్స, విదేశ యంత్రములతో ప్రత్యేక చికిత్స, పోస్టుద్వారా కూడా చికిత్స గలదు.

రావూస్ క్లినిక్

టి. బి. రోడ్, తెనాలి. ఫోన్: 700

త్వరపడండి కొద్ది టిక్కెట్లు మాత్రమే ఉన్నాయి.

ఘ ట న

ఎంతలో ఎదుగుతారు. బహుశా పెళ్లై పోయిందేమో? చీరల్లో ఉన్న సరోజను ఊహించుకుందామన్నా 'అమ్మా' లంటూ చేతులు చాచే చిన్నారి పాప రూపు మాత్రమే గుర్తొస్తున్నది. ఏం చేస్తుందో, ఎక్కడ ఉందో, ఎలా ఉందో నిట్టూర్చాను. మరు నాడు సరోజ పుట్టిన రోజు. చక్కని నైలెక్స్ చీర, దానికి సరిపడే బ్లౌజ్ పీస్ తీసికెళ్ళి ఆంటీ కిచ్చాను. మామూలు చిరునవ్వుతో అందుకున్నారు ఆంటీ. మరి రెండు సంవత్సరాలు గడిచిపోయాయి.

మధు చదువు ఇంకో ఏడాదితో అయిపోతుంది. వాడికప్పుడే పెళ్లి సంబంధాలు వస్తున్నాయి. తెలిసిలకు ఇంటికి వచ్చిన మధు ఈసారెందుకో హుషారుగా లేడు. వచ్చిన దగ్గర నుంచి గమనిస్తున్నాను. ఏదో చెప్పలేక బాధపడుతున్నట్లుగా ఉన్నాడు. ఒక రోజు రాజా, రఘు సినిమా కెళ్ళారు. వారు ఎవరో ఫ్రెండింటి కెళ్ళారు. పనంతా అయింది. తీరిగ్గా కూచున్నాను. మధు నా ఒళ్ళో తల పెట్టి పడుకున్నాడు.

"చిక్కిపోయావేరా నాన్నా. బాగా చదువుతున్నావా."

"లేదమ్మా. అమ్మవు కటూ నీ కళ్ళ కింకా పాపాయిలా కన్పిస్తాను."

నిజమే నాకు చిన్నవాడిలా కనుపిస్తున్నాడు పిచ్చివెధవ పీడి కప్పుడే పెళ్ళేమిటి అనుకున్నాను.

"అమ్మా"

"ఏమిటి నాన్నా"

"నే చెప్పేది విని నన్ను క్షమిస్తావా అమ్మా"

ఉలిక్కి పడ్డాను. "అంత క్షమించరాని తప్పు చేశావా మధూ."

"లేదమ్మా. నాదృష్టిలో అది అప్పు కాదు."

"మరి... చెప్పు"

ఒకసారి నా వైపు చూసి కళ్ళు దించుకున్నాడు. ఆ కళ్ళల్లో పన్నని చెదురు. మీద కట్టు వచ్చినా పసితనం వదలని ముఖం. ఏం వినాల్సివస్తుందో నాలో ఏదో ఆందోళన.

"నాగపూర్‌లో మా ఇంటివారమ్మాయి జ్యోతి. బియస్సీ పాసైంది. తల్లిలేదు. తండ్రి ఇంజనీర్. ఆంధ్రాస్ కాదు. తనకు మనసిచ్చాను. మాటకూడా యిచ్చాను. నువ్వు నాన్నగార్ని ఒప్పించగలవనే ధైర్యంతో వున్నాను. వాళ్ళ నాన్నగారు మా పెళ్లికి తొందరపడుతున్నారు. అందుకని...మరి..."

హఠాత్తుగా మనసు మూగబోయింది. మధు నోటినుండి సరిక్రొత్త సమస్య. క్రిందటి క్షణంవరకూ పసివాడిగా కనుపించిన మధు, అందుకోలేనంత ఎత్తుగా, ఎదిగిపోయాడు. చాలాసేపు మౌనంగా కూచున్నాను. నా జవాబుకోసం నిరీక్షిస్తున్నాడు. ఏం చెప్పాలో తోచలేదు. "నిదపో నాన్నా. ఆలోచిస్తాను." లైటార్పి క్రిందకు వచ్చాను. మధుకు చెప్పాలే గాని నాకా రాత్రంతా నిదలేదు.

"తెలుగు పిల్ల కాదు. కులం, మతం అలా ఉంచినా భాష కూడా ఒకటికాదు. ఆయన ఒప్పుకుంటారా? అసలెలా ఒప్పించగలను. బంధువులంతా ఏమనుకుంటారు. ముఖ్యంగా పరాయి రాష్ట్రపు పిల్లను చేసుకుంటే మధు నాకు దూరమైపోతాడేమో?" ఈ ఊహ గుండెల్లో ఎన్నని మంటరేపుతుంది. ఇది భరించలేను. నాకు ఆడపిల్లలు లేకపోవడంతో వాళ్ళ పెళ్ళిళ్ళు కావేమోననే భయంలేదు. కాని ఎలా? ఎద్దని శాసిస్తే కన్నీరు పెడితే పదు రాలు కదపలేడు. కాని ఆ నీలి కళ్ళలో ఇంక వెలుగుండదు. చిన్నప్పటినుంచి అంతే. సున్నితమైన మనసు వాడిది. వాడు ఇష్టపడింది. నాకిష్టం లేని పని ఏదైనా చెయ్యపడ్డని గట్టిగా కసురుతే చేసేవాడు కాదు. కాని ఆ రోజంతా ఓడిపోయినట్లు ముఖం దించుకుని దిగులుగా ఉండేవాడు. మధు జీవితంలోని అశాంతిని మాత్రం భరించగలనా? అలాగాని ఈ పెళ్ళికి ఒప్పుకుని అయిన వాళ్ళందరికీ దూరమై, మచ్చలేని ఈ కుటుంబపు పరువును, వారి మర్యాదను మంటగలుపగలనా? ఎలా ... ఎలా ఈ సమస్యను పరిష్కరించను. ఆలోచనలతో తెల్లారిపోయింది. రోజంతా మధును తప్పించుకుని తిరిగాను. మరునాడు మా దూరపు బంధువు ఒకాయన పిచ్చి వాళ్ళింట్లో పెళ్ళని ముగ్గురు పగపిల్లల్ని ఎలాగూ తెలపలే కదా రమ్మని బ్రతిమిలాడి తీసికెళ్ళాడు. వారం రోజుల తరువాత వచ్చారు ముగ్గురూ. వారం రోజుల వ్యవధి దొరికింది గాని నా ఆలోచనలకు అంతుచిక్కలేదు. ఒకవైపు మధు భవిష్యత్తు, మరో వైపు కుటుంబ పరువు, ప్రతిష్టలు.

"అమ్మ! వారం రోజులకే ఇంత చిక్కి

పోయావేం'' అన్నం తింటూ అడిగాడు రాజా.

''అన్నయ్యమీది వెంగకదమ్మా'' చిలిపిగా అన్నాడు రఘు.

''నీ మొహంలే తిను'' ఆలోచనతో మానసికంగా అలసిన నేను శారీరకంగా చిక్కినట్లు కనుపించానేమో. ఒకసారి నావైపు చూసి తలదించుకున్నాడు మధు.

''క్షమించమ్మా! నా వల్లనే కదూ'' అన్నట్లున్నయ్యా చూపులు.

ఆ సాయంత్రం వంటపనిలో బిజీగా ఉన్న నా దగ్గరకు వచ్చాడు మధు.

''ఏం కావాలిరా!''

''ఉత్తరం వచ్చిందమ్మా!''

''ఉత్తరమా. అక్కడ పెట్టు పనిలో ఉన్న నేను చాల సేపటి ఉత్తరాన్ని చూడలేదు. విప్పాను.

''డియర్ మధూ

బాధ నివారణ కోసం
అయొడెక్స్
రుద్దటం అవసరం

ఇతర ఆయింట్‌మెంట్స్ మీకు బాధనుంచి ఉపశాంతిని యియ్యవచ్చు. అయొడెక్స్ ఉపశాంతిని యిస్తూ, బాధను నివారిస్తుంది. దీనిలో అయొడిన్ ఉంది గనక.

కండరాల నొప్పులకూ, కీళ్ళ నొప్పులకూ ఒకే ఒక ఆయింట్‌మెంట్-అయొడెక్స్.

అయొడెక్స్-మిమ్మల్ని మళ్ళీ చురుకుగా పనిచేసేలా చేస్తుంది.

లింటాస్-10 DEX.4-140 TL

రేపు మూడున్నర ఎక్స్‌ప్రెస్‌కి వస్తున్నాను. రిసీవ్ చేసుకో. మర్చిపోకు. ఎక్స్‌ప్రెస్ మూడున్నరకు.

నీ జ్యోతి.

గులాబిరంగు కాగితంమీది ఆకుపచ్చని అక్షరాలు ముద్దుగా, సొందికగా ఉన్నాయి. ఉత్తరం ప్రక్కన పెట్టి పనిలో మునిగిపోయాను. మధ్యాన్నం రెండైంది. నిద్రపోతున్న మధును లేపుదామని గదిలో కెళ్లాను. పరీక్షగా చూడలేదు గాని పిచ్చి వెధవ చిక్కిపోయాడు. బుగ్గలపై కన్నీటిచారలు. నా గుండెల నెవరో నొక్కుతున్నట్లుగా బాధపడ్డాను. మధు కన్నీరు పెట్టటం అరుదైన విషయం. ఎలాంటి బాధనైనా మౌనంగా భరిస్తాడు. ఈ ఉదాహరణ చాలు మధు హృదయంలో జ్యోతికి ఉన్నస్థానం ఏమిటో చెప్పటానికి.

"మధూ లేవన్నా" నెమ్మదిగా తలమీద చెయివేశాను. ఉలిక్కిపడి లేచాడు. "లేచి ముఖం కడుక్కునిరా. టిఫిన్ తిందువుగాని, రెండైంది. స్టేషన్ కెళ్లాలిగా" మధుకళ్ళల్లో ఇంద్ర ధనస్సులాంటి మెరుపు. నిట్టూర్చాను.

ఆ అమ్మాయిఎవరైనాఎలాంటిదైనామధు స్నేహితురాలు. ఇంటికొచ్చిన ఆడపిల్లను అవమానించకూడదు. తరువాత సందర్భాన్ని బట్టి చూసుకోవచ్చు. చదువునేర్పిన సంస్కారం నాలో మాసిపోలేదు. ఇంతలో ఫోన్ మ్రోగింది.

"హలో."

"హలో రాధా. సరోజ వచ్చింది. చూస్తావా."

"ఆంటీ...ఆంటీ...ఏమిటి మీరంటున్నది. సరోజ...నా పాపవచ్చిందా? ఇప్పుడే వచ్చిందా. వస్తున్నాను ఆంటీ"

"ఓహో...రాధా...తొందరపడక. సరోజ రేపు వస్తుంది. రేపుదయం రా"

ఒక్కక్షణం నీరసంగా అనిపించింది. ఇంతలో గుమ్మంలో టాక్సీ ఆగింది. ఫోన్ పెట్టేసి వీధిలోకి నడిచాను. మధు వెనుకతల వంచుకుని వస్తోంది ఆ అమ్మాయి. సన్నగా, తెల్లగా, నాజూగ్గా, చిన్ని పెదాలతో, పెద్ద కళ్లతో ఆకర్షణీయంగా ఉంది జ్యోతి. అందరికీ పరిచయం చేశాడు. "మా అమ్మ."

కళ్లనిండుగా ఆనందం నింపుకుని 'నమస్తే' అంది వినయంగా.

ఘటన

ఆ కళ్లలో సరోజ కనుపించింది. లోపలికి తీసికెళ్ళాను. మరునాడు ఆంటీ ఫోన్‌కాల్ కోసం చూస్తున్నాను. జ్యోతి, మధు, రఘు, రాజా ఎక్కడికో వెళ్ళారు. గణగణా మ్రోగింది ఫోన్.

"హలో" గుండెలు వేగంగా కొట్టుకుంటున్నాయి.

"రాధా. సరోజ వచ్చింది. రా"

ఆనందంతో చేతిలోని రిసీవర్ జారిపోయిందనుకున్నాను. పళ్ళంతా చెమట పట్టేసింది. అంతు తెలియని సంతోషంతో ఉక్కిరి బిక్కిరి అయినాను.

"ఎన్నాళ్ళకు పాపను చూడబోతున్నాను. నా పాప నన్ను గుర్తిస్తుందా? అమ్మా అంటూ దగ్గరకు వస్తుందా లేక దూరంనుంచే నమస్తే... ఊహూ అలా కాకూడదు." టాక్సీలో హాస్పిటల్ దగ్గరకు వచ్చాను. పరుగెడుతున్నట్లు ఆంటీ రూంలోకి వచ్చిన నాకు అక్కడ ఆంటీ ఒక్కరే కనుపించారు.

"నమస్తే ఆంటీ పాప ఏది..." త్వరగా రావటంవల్ల ఆయాసపడ్డాను. మామూలు చిరునవ్వుతో చూస్తూ.

"కూర్చో...కూర్చో ... ఈనీళ్ళు త్రాగి అలసట తీర్చుకో ముందు." అన్నారు ఆంటీ. గటగటా నీళ్ళుత్రాగి. "చూపండి" అన్నాను. ఇద్దరం మరో రూంలోకి వెళ్ళాము.

"ఇదిగో నీ పాప."

మధు ప్రక్కన కూర్చున్న జ్యోతి అయోమయంగా చూస్తోంది. నా కర్థం కాలేదు.

"సరోజా.ఈమె నువ్వు చూడాలని వచ్చిన అమ్మ" ఆంటీ మాటలతో ఈ లోకంలోకి వచ్చాను. రెండడుగులు వేశాను. ప్రపంచం గిర్రునతిరుగుతున్నట్లుగా అనిపించింది. నీళ్ళు నిండిన కళ్ళకు మసగ్గా కనుపించింది ఇన్నాళ్ళూ జ్యోతి పేరుతో పెరిగిన సరోజ. చేతులు చాచేలోగా కుప్పకూలిపోయాను. తిరిగి కళ్ళు తెరిచేసరికి సోఫామీద ఉన్నాను. ముందుగా కనుపించింది సరోజ. పదహారేళ్ళ మమతా ఒక్కసారి గుండెల్లో పొంగింది. ఆర్తిగా చేతులు చాచాను.

"అమ్మా. అమ్మా" అంటూ సరోజ నా కౌగిలిలో వాలిపోయింది. చిన్నారి సరోజ "అమ్మా" అన్నట్లుగా అనుభూతి చెందాను. పిచ్చిగా గుండెల కదుముకుని కన్నీటితో తడిపేశాను. నా కెంత తృప్తిగా, గర్వంగా, ఆనందంగా ఉంది.

"రాధ. ఈ రోజు నీకు పండుగ కదూ" నవ్వుతున్న ఆంటీ నా కళ్ళకు దేవతలా కనుపించారు. "ఆంటి మీకొక శుభవార్త. ఈ సరోజే నా యింటికి కోడలుగా వస్తోంది. చిన్నప్పుడు కూతురుగా ఇక్కడ నుంచి తీసికెళ్ళామని ప్రయత్నించి, వారి మాట కాదన లేకపోయాను. సరోజకు దూరమై బాధపడ్డాను. ఇప్పుడు నా బాబు మధు తోడున్నాడు. అందుకే సరోజను నా ఇంటికి దీపంగా చేసుకుంటున్నాను." మధు, సరోజల ముఖాలు ఆనందంతో వెలిగాయి. ఆ క్షణంలో లోకం, బంధువులు, పరువు, ప్రతిష్ఠ, జాతి, భాష ఏవి గుర్తు రాలేదు. నిండుగా నా కళ్ళకు కనుపిస్తున్న మధు, సరోజలు తప్ప.

కాదేదీ కవిత కనర్హం

రాత్రివేళ వస్తావు,
రాత్రివేళే పోతావు,
రానైనా రావు పగలు
తెలియకుండా వస్తావు,
తెలియకుండానే పోతావు,
అలసి సొలసి ఉంటాను నేను,
అలాగేవచ్చి పడుకుంటాను,
ఎప్పుడోవచ్చి పలకరిస్తావు,
నిద్రనుంచి లేపుతావు,
చురుక్కుమని లేస్తాను నేను,
ఎక్కడో దాక్కుంటావు నీవు,
నేనంటే, నీకెందుకే యింత ప్రేమ
లిల్లీ,
నా తీయనైన రక్తమేనా? నీకు
కానుక నా నల్లీ!?

—రామలక్ష్మి, జి.